# మానవత్వం

బొటిల్స్ లెక్క చూసుకుని అన్నీ సరిగ్గా
న్నాయనిపించిన తరువాత డ్యూటీకెక్కాడు
పౌండర్ వెంకటేశం. అతను గవర్నమెంటు
స్పిటల్ బ్లడ్‌బ్యాంక్‌లో కాంపౌండర్. అప్పుడ
పు డ్యూటీ వేరొక చోట వేసినప్పుడు లెక్క
సుకొని డ్యూటీ ఎక్కుతాడు. రోజుకు
కోమంది వచ్చి ఎంతోకొంత చేతిలో పెట్టి
కు కావల్సిన బాటిల్స్ తీసుకెళ్తుంటారు.
న కమీషన్ స్టాఫ్ అంతా సమానంగా పంచు
టారు.

పేషెంట్స్ ఎవరు రాకపోవటంతో బోర్
ంచి పేపరు చదువుతూ కూర్చున్నాడు.
తలో ఓ పదేళ్ళ పిల్లాడు పరిగెత్తుకుంటూ వచ్చి
బల్‌పై చిన్న కాగితం ముక్క ఉంచి ''ఈ
టిల్ ఇవ్వండి సార్'' అన్నాడు హీన స్వరంతో.

పెద్దవాళ్ళతో పాటు పిల్లలు రావటం చూశాడు
, పిల్లలుగా ఎప్పుడూ రాలేదు. అందుకని
త ఆశ్చర్యపోయాడు. పెద్దవాళ్ళు పంపివుం
ని సమాధానపరచుకుని, ఓసారి పిల్లాడిని
ంగా చూసి, మళ్ళీ పేపరులోకి తలదూర్చి
ంద రూపాయలు తెచ్చావా?'' అన్నాడు అల
ప్రకారంగా.

పిల్లాడు తెల్లమొహం వేశాడు.

సమాధానం రాకపోవటంతో చికాకుగా పేపరు
క్కనపెట్టి పిల్లాడిని పరిశీలనగా చూశాడు. పరిగె
ుకు రావటం వలన ఆయాసపడుతున్నాడు.
ట్టుంతా చెదిరిపోయింది. రోజుల తరబడి ఏడ్చి
ట్లు కళ్ళు ఎర్రగా వాచాయి. కన్నీళ్ళు కళ్ళలో
డలేక ఎండిన చారికలు ఉన్న చెంపలపై జారు
న్నాయి. కొద్దిగా మాసిన బట్టలతో ఉన్నాడు.
హంలో పసితనపు ఛాయలు స్పష్టంగా కనిపిస్తు
్నాయి. పిల్లవాడి వాలకం చూస్తుంటే జాలి, బాధ
పాటు పెద్ద కష్టమేదో కలిగినట్టు అనిపిస్తోంది.
విధంగా ఊహించుకోవాలో అర్థంకాని పరిస్థి
లో ''ఎవరికి బాబు బాటిల్స్'' ఆప్యాయంగా
ల నిమురుతూ అడిగాడు.

ఆ ఆదరణకి పిల్లాడి కళ్ళు చెమర్చాయి.

డబ్బుల నుండి టాపిక్ డైవర్ట్ అయి, లాలన
దురయ్యే సరికి రిలీఫ్ అనిపించి ''మా అమ్మకి
ర్'' అన్నాడు కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ.


అయోమయ స్థితిలో పడ్డాడు వెంకటేశం.
మ్మకోసమైతే మరి నాన్న లేడా! మనసుండబట్ట
క ''మరీ... నాన్న లేరా. ఎక్కడికెళ్ళారు?'' అని
డిగాడు.

''అమ్మ తల పగులకొట్టి, డబ్బులు తీసుకొని
ాగటానికి వెళ్ళారు'' మధ్యలో వెక్కుతూ మళ్ళీ
చెప్పాడు.. ''చుట్టుపక్కల వాళ్ళు హాస్పిటల్లో
చేర్చి వెళ్ళిపోయారు. ఒక్కడినే వున్నాను. అమ్మ
మాట్లాడటం లేదు. నాకు చాలా భయంగా
ఉంది'' అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ చొక్కాతో
కళ్ళు తుడుచుకున్నాడు.

అప్రయత్నంగా వెంకటేశం హృదయం కరిగి
కన్నీటి రూపంలో చెంపలపై జారింది. కన్నతల్లి
కోసం ఆ పసిహృదయం పడే ఆరాటం
చూస్తుంటే మనసు చలించిపోయింది.

వెంకటేశం కళ్ళల్లో నీళ్ళు చూసి కంగారుపడి
అర్థంగాక అమాయకంగా చూస్తుండిపోయాడు
పిల్లాడు.

''మీ అమ్మకి ఇంకెవరూ లేరా?'' అనున



యంగా అడిగాడు.

''అమ్మకి నేను, నాకు అమ్మ తప్ప ఎవరూ
లేరు. అమ్మ అనాధంటా. మా అమ్మ చాలా
మంచిదంకుల్. అన్నం తినిపిస్తుంది, పాటలు
చెప్తుంది, బోలెడన్ని కథలు కూడా చెబుతుంది.
కాని...'' అంటూ మధ్యలోనే ఆపేశాడు అమా
యకమైన మాటలని.

ఏమిటన్నట్టుగా చూశాడు వెంకటేశం. ఫర్వా
లేదు ధైర్యంగా చెప్పమని చిన్నగా భుజం తట్టి అను
నయించాడు.

''అమ్మ మళ్ళీ మాట్లాడాలంటే, డాక్టర్‌గారు
మీ దగ్గర బాటిల్ తీసుకురమ్మన్నారు'' అంటూ
డబ్బులు లేని తన నిస్సహాయతకు తలవంచుకు
న్నాడు.

డబ్బులు అడిగినందుకు గుండెలు పిండిన
ట్టుగా బాధపడ్డాడు వెంకటేశం. తన తల్లికోసం ఆ
పసివాడు ఎంతగా ఏడ్చాడో అర్థం చేసుకున్నాడు.
అమాయకమైన ఆ పసి హృదయానికి భగవం
తుడు పరీక్ష పెడుతున్నాడు అనుకున్నాడు.

ఇంతలో పిల్లవాడు దగ్గరగా వచ్చి ''ఇంట్లో
ముంతలో డబ్బులున్నాయి.. ముందు బాటిల్
ఇవ్వండి. వెంటనే నేను వెళ్ళి తీసుకొస్తాను. నిజ
మండి నేను నిజంగా తీసుకొస్తానండి. అమ్మ
తోడు'' అంటూ తలపై చేయిపెట్టుకుని ప్రతి
మాలుతున్నట్టు అమాయకంగా అడిగాడు.

దుఃఖంతో గొంతు పూడుకుపోయింది వెంక
టేశానికి. కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరిగాయి. పిల్ల
వాడిని గుండెకు హత్తుకుని ఏడవాలనిపించింది.
తమాయించుకున్నాడు. లోపలికి వెళ్ళి బాటిల్
తీసుకుని వచ్చి ''డబ్బులేమీ ఇవ్వక్కర్లేదమ్మా..
తీసుకెళ్ళు'' అంటూ బాటిల్ ఇచ్చి పిల్లాడి
బుగ్గలు పుణికాడు.

ఒక్కసారిగా పిల్లాడి మొహంలో వెలుగొచ్చే
సింది. ఆనందంగా బాటిల్ తీసుకుని ''మీరు
చాలా మంచివారంకుల్'' అంటూ ఉత్సాహంగా
తన తల్లి ఉన్న వార్డువైపు పరుగెత్తాడు. చెమ్మగిల్లిన
కళ్ళతో పిల్లాడు వెళ్ళిన వైపే చూస్తుండిపోయాడు
వెంకటేశం.

ఇప్పుడు వెంకటేశం మనసులోని బాధ చేత్తో
తీసేసినట్టనిపించింది.

**-జి. సిహెచ్. శ్రీనివాసరావు**
(హైదరాబాద్)